# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





సంపుటి : 01 | సంచిక : 144 | వరంగల్ | గురువారం, 19 ఫిబ్రవరి 2026 | పేజీలు : 02




## నగరం అంతట కాలుష్య నివారణకు

# సత్వర చర్యలు

- విద్యుత్తు ఉత్పాదకతే అసలైన కరెన్సీ
- ముంబై సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, పాలకుర్తి వాణి :** 2034 నాటికి నెట్ జీరో నగరంగా హైదరాబాదును అభివృద్ధి చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో భావి పురోగతి అంతా గ్రీన్ ఎనర్జీతోనే ఉంటుందన్నారు. కాలుష్య నివారణకు నగర మంతటా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముంబై క్లైమేట్ వీక్ సదస్సులు సీఎం పాల్గొన్నారు. భావితరాల పురోగతి రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీతోనే ఉంటుందన్నారు. 2034 నాటికి ప్రస్తుత 200 బిలియన్ డాలర్ల నుంచి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామన్నారు. 2047 నాటికి మూడు రియల్ డార్లింగ్ అభివృద్ధి చేయాలనే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. గ్లోబల్ సాఫ్ట్వేర్, టెక్ సంస్థలు తమ బ్యాక్ ఆఫీస్ కార్యకలాపాలకు భారత్ ను ప్రధాన కేంద్రంగా గుర్తించాయన్నారు. అందుకే ప్రపంచంలోనే అత్యధిక గ్లోబల్ క్యాపబులిటీ సెంటర్లు మనదేశంలో ఉన్నాయన్నారు. సాంకేతిక పరుగుల యుగంలో తయారీ రంగం ఎక్కువగా అవకాశాలను కోల్పోయిందన్నారు. కరోనా అనంతరం ప్రభుత్వాల దృష్టి కోణం మారింది. ప్రస్తుతం అభివృద్ధిలో తయారీ రంగం పర్యావరణ పరిరక్షణకు స్థిరత్వంగా కీలకంగా మారాయి అన్నారు. అటు ముఖ్యమంత్రి నేడు కాంగ్రెస్ అగ్ర నేతలతో సమావేశం కానున్నారు. రాష్ట్ర తాజా రాజకీయ పరిస్థితులు ఇతరాత్న అంశాలపై వారితో చర్చించే అవకాశాలు ఉన్నాయి.



## తొర్రూర్‌లో అంబరాన్నంటిన

# కాంగ్రెస్ సంబరాలు

- భారీ ర్యాలీతో విజయోత్సాహం
- మార్మోగిన నినాదాలు
- ఎమ్మెల్యే, ఝాన్సిరెడ్డి, నూతన చైర్మన్ కు సత్కారం

**తొర్రూరు, పాలకుర్తి వాణి:** తొర్రూర్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను కైవసం చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ స్థాయిలో విజయోత్సవ సంబరాలు నిర్వహించాయి. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా జరిగిన విజయోత్సవ ర్యాలీ ఉత్సాహభరితంగా సాగింది. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి తో పాటు నూతన చైర్మన్, వైస్ చైర్మన్, కార్పొరేటర్లను గజమాలతో సత్కరించారు.





# ముగిసిన మహాశివరాత్రి ఉత్సవాలు, జాతర

**(కమ్మగాని రమేష్, సీనియర్ జర్నలిస్టు)**

పాలకుర్తి వాణి , పాలకుర్తి: జనగాం జిల్లా పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో మహాశివ రాత్రి జాతర బ్రహ్మోత్సవాలు బుధవారం అగ్నిగుం డాలు, మహాఅన్నపూజ, పూర్ణహుతితో ముగిసింది. చివరి రోజు ఆలయంలోని మెట్ల ఎదురుగా ఏర్పాటు చేసిన అగ్నిగుండంలో ఆలయ ఈఓ భాగం లక్ష్మీ ప్రసన్న నేతృత్వంలో తెల్లవారు జామున స్వామివార్లను పల్లకిలో వాహనకారులు, భక్తులు పెద్ద ఎత్తుకొని అగ్నిగుండంలో నడిచి తమ భక్తిని చాటుకున్నారు. భగభగ మండే నిప్పుల



కణాలపై భక్తులు భక్తి శ్రద్ధలతో ఓం: నమో శివాయ.. హర హర మహాదేవ శంభో శంకర అంటూ అగ్నిగుండాలపై భక్తులు నడిచి వెళ్లారు. అనంతరం జరిగిన పూర్ణ హుతి, స్వామివారికి 25 కేజీల పెరుగన్నంతో అర్చకుడు దేవగిరి శ్యామ్ శర్మ మహా అన్నపూజ నిర్వహించారు. అగ్నిగుండం వద్ద ఎలాంటి సంఘటలను జరగకుండా ఎస్సై దూలం పవన్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న, అర్చకులు డివిఆర్ శర్మ దేవగిరి అనిల్ కుమార్, మత్తగంజం నాగరాజు, సిబ్బంది, ముంజ రాములు, ఓం ప్రకాష్, రమేష్, సరోజన తదితరులు పాల్గొన్నారు.

## బంజారా అస్తిత్వ కేతనం..

# సేవాలాల్ పుణ్యక్షేత్రం

### అడవి చెంతనా? రాజధానిలోనా?

తెలంగాణ గుండెకాయ వంటి హైదరాబాద్ నగరం నేడు ప్రపంచపటంలో మెరుస్తోంది. కానీ, ఈ మెరుపుల వెనుక కొన్ని శతాబ్దాల క్రితం తమ రక్తాన్ని, చెమటను ధారపోసిన ఒక వీర జాతి కథ ఉంది. అదే 'బంజారా' జాతి. బంజారాల ఆరాధ్య దైవం, అహింసా మూర్తి, సమాజ సంస్కర్త శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల వేళ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన గిరిజన లోకంలో ఒక పెను సంచలనానికి, చర్చకు దారితీసింది. నల్లమల అడవుల్లోని అచ్చంపేట ప్రాంతంలో సేవాలాల్ పుణ్యక్షేత్రాన్ని నిర్మిస్తామన్న ప్రతిపాదన పట్ల ఒకవైపు హర్షం వ్యక్తమవుతున్నా, మరోవైపు గిరిజన మేధావులు, ప్రజలు ఒక బలమైన ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. అది కేవలం ఒక దేవాలయం గురించి కాదు.. అది తమ జాతికి దక్కాల్సిన 'చారిత్రక గౌరవం' గురించి!



**ఆందోళనలు ..? అభ్యంతరాలు..?**

నల్లమల అటవీ ప్రాంతం ఆధ్యాత్మికంగా ఎంతో పవిత్రమైనది. శ్రీశైలం వెళ్లే దారిలో సేవాలాల్ క్షేత్రం ఉండటం బాగుంటుందని ప్రభుత్వం భావిస్తోంది. అయితే, దీనిపై కొన్ని కీలక అభ్యంతరాలు ఉన్నాయి. రాజధాని హైదరాబాద్ అన్ని జిల్లాలకు, ఇతర రాష్ట్రాల గిరిజనులకు కేంద్ర బిందువుగా ఉంటుంది. అటవీ ప్రాంతం కంటే నగరానికి సమీపంలో ఉంటే భక్తుల తాకిడి, పర్యాటక అభివృద్ధి ఎక్కువగా ఉంటుంది. అటవీ ప్రాంతంలో భారీ నిర్మాణాల వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతినే అవకాశం ఉందని కొందరు ఆందోళన చెందుతున్నారు. సేవాలాల్ మహారాజ్ కేవలం గిరిజనులకే పరిమితమైన దైవం కాదు. ఆయన ఒక 'విశ్వగురువు'. అడవిలో నిర్మిస్తే అది కేవలం గిరిజన ప్రాంతానికే పరిమితం చేసినట్లు అవుతుందేమోనన్న భావన గిరిజన వర్గాల్లో ఉంది.

**చరిత్ర సాక్షిగా.. హైదరాబాద్ నిర్మాణంలో బంజారాల పాత్ర**

బ్రిటిష్ కాలం పూర్వం నుండి ఇప్పటి వరకు.. దేశంలో రవాణా వ్యవస్థలు, రైలు మార్గాలు లేని రోజుల్లో ఈ నగరాన్ని నిర్మించడంలో బంజారాలు పోషించిన పాత్ర అద్వితీయం. ఉత్తరాది నుండి దక్షిణాదికి, సముద్ర తీరాల నుండి నగరాలకు ఉప్పు, ధాన్యాలు, ఆయుధాలు మరియు నిర్మాణ సామగ్రిని తమ వేల సంఖ్యలోని ఎడ్ల బండ్ల (తాండాల) ద్వారా చేరవేసింది బంజారాలే.

**నగర పునాదులు**

గోల్కొండ కోట బురుజుల నిర్మాణానికి కావాల్సిన రాళ్లను, సున్నాన్ని నల్లమల అడవుల నుండి మోసుకొచ్చింది వీరి శ్రమశక్తే. నేటి 'బంజారా హిల్స్' ఒకప్పుడు వీరి విడిది కేంద్రం. నిజాం రికార్డుల ప్రకారం, హైదరాబాద్ నడిబొడ్డున వేల ఎకరాల భూమి బంజారా పూర్వీకుల ఆధీనంలో ఉండేది. కాలక్రమేణా నగరీకరణ పేరుతో ఆ భూములు ప్రభుత్వాల వశమయ్యాయి.. నగరాన్ని పోషించడంలో, రక్షించడంలో బంజారాలు చేసిన త్యాగాలు చరిత్ర పుటల్లో తక్కువగా కనిపించవచ్చు, కానీ ఈ నగర ప్రతి గల్లీలో వారి పాదముద్రలు ఉన్నాయి.

**అడవిలోనా? ఆత్మగౌరవ కేంద్రం కావాలా?**

ముఖ్యమంత్రి ప్రతిపాదించిన అచ్చంపేట అటవీ ప్రాంతం పవిత్రమైనదే కావచ్చు. కానీ, గిరిజన సమాజం దీనిపై కొన్ని ప్రాథమిక ప్రశ్నలను లేవనెత్తుతోందిమళ్ళీ అడవికేనా? బంజారాలను ఎప్పుడూ అడవికే పరిమితం చేయాలనే ధోరణి మారాలి. హైదరాబాద్ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన జాతికి, వారి ఆరాధ్య దైవానికి రాజధాని నడిబొడ్డున చోటు లేకపోవడం ఏమిటి?

**వంద ఎకరాల డిమాండ్**

20 ఎకరాలు అనేవి సేవాలాల్ మహారాజ్ వంటి విశ్వగురువు విగ్రహానికి, మ్యూజియంకు, గిరిజన సాంస్కృతిక కేంద్రానికి ఏమాత్రం సరిపోవు. 100 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ స్థాయి పుణ్యక్షేత్రం కావాలని గిరిజనులు కోరుతున్నారు. హక్కుగా అడుగుతున్నారు.. తమ పూర్వీకుల వేల ఎకరాల భూమి ఉన్న హైదరాబాద్‌లో కనీసం 100 ఎకరాలను కేటాయించాలని కోరడం గిరిజనుల ధర్మబద్ధమైన హక్కు. సేవాలాల్ మహారాజ్ పుణ్యక్షేత్రం అనేది కేవలం ఒక కట్టడం కాదు.. అది తరతరాలుగా శ్రమించిన ఒక వీర జాతికి ఇచ్చే 'చారిత్రక నీరాజనం'. అడవిలో నిర్మిస్తే అది ఒక ప్రాంతానికే పరిమితం అవుతుంది, అదే హైదరాబాద్‌లో నిర్మిస్తే అది ఒక 'విశ్వ గుర్తింపు' అవుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిరిజనుల మనోభావాలను గుర్తించి, వారి ఆకాంక్ష మేరకు హైదరాబాద్‌లోనే 100 ఎకరాల భూమిని కేటాయించి సముచిత గౌరవం కల్పిస్తారని ఆశిద్దాం. అప్పుడే బంజారాల ఆత్మగౌరవ కేతనం ఎత్తుగా ఎగురుతుంది...

జై బంజారా.. జై సేవాలాల్ మహారాజ్..!



**అభినందనలతో**

**- తేజావత్ రవి నాయక్**

**ఆంధ్రజ్యోతి జర్నలిస్ట్, మహబూబాబాద్ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్, ముఖ్య సలహాదారులు తెలంగాణ స్టేట్**

## సీఎం కప్ 2 రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు తండ్రి, కూతురు

**పాలకుర్తి, పాలకుర్తి వాణి :** రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు మండల కేంద్రం లోని చెన్నూర్ గ్రామానికి చెందిన బాలబోయిన సందీప్, తన కుమార్తె బాలబోయిన స్మైలిక ఎంపికయ్యారు. వీరు ఈ నెల 14వ తేదీన జనగామ జిల్లా లోని ప్రెస్టన్ ఇన్స్టిట్యూట్ హై స్కూల్ గ్రౌండ్ లో జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ చూపారు. పురుషుల విభాగంలో సందీప్, మహిళా ల విభాగంలో స్మైలిక రాష్ట్ర స్థాయి పోటీలకు తండ్రి, కూతురు ఎంపికయ్యారు. వీరు ఈనెల 20నుండి 23 వరకు మెదక్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి సీఎం కప్ 2 చాంపియన్ షిప్ లో తండ్రి, కూతురు పాల్గొననున్నారు. సందీప్ గతంలో ఏడు సార్లు రాష్ట్ర స్థాయి పోటీల్లో, ఒక సారి జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. స్మైలిక గతం లో ఐదు రాష్ట్ర స్థాయిపోటీలలో మరియు రెండు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్నారు. కావున రాష్ట్ర





స్థాయి పోటీలకు ఎంపికైన తండ్రి కూతురును గ్రామానికి, జిల్లా కి రాష్ట్ర నికి మంచి పేరు తేవాలని గ్రామసుల అభినందించారు.

## కడవెండి వాసికి ప్రతిష్ఠాత్మక 'పద్మా చక్ర' అవార్డు

**దేవరుప్పుల, పాలకుర్తి వాణి :** మండలంలోని కడవెండికి చెందిన సామాజిక కార్యకర్త, సీనియర్ ఫోటోగ్రాఫర్ గుమ్మడవెల్లి సోమన్న ప్రతిష్ఠాత్మక 'పద్మా చక్ర' అవార్డుకు ఎంపికయ్యారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శ్రీ ప్రగతీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 22 (ఆదివారం)న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ అవార్డును ప్రధానం చేయనున్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న సోమన్న.. రాస్తారోకోలు, సకల జనుల సమ్మె, వంటావార్పు వంటి కార్యక్రమాల్లో ముందుండి నడిచారు. వృత్తిరీత్యా ఫోటోగ్రాఫర్‌గా సేవలు అందిస్తూనే, సామాజిక స్పృహ కలిగించే పలు లఘు చిత్రాలను నిర్మించి ప్రజల మన్ననలు పొందారు. ఆయన సేవలను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేయడం పట్ల గ్రామస్తులు, పద్మశాలి సంఘం నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సోమన్న మాట్లాడుతూ..



తనను గుర్తించి అవార్డుకు ఎంపిక చేసిన వల్లూరి ఫౌండేషన్ సీవీ శ్రీనివాస్ రాజుకు, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.



## ఇంటర్ పరీక్షలకు

# పకడ్బందీ ఏర్పాట్లు

- **జిల్లాలో 16 పరీక్ష కేంద్రాలు**
- **కంట్రోల్ రూమ్ ఏర్పాటు**
- **కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**పాలకుర్తి వాణి, జనగామ :** ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలకు పరీక్ష కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహన పై చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్ నితిన్ తో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 25 నుంచి వచ్చే నెల (మార్చి) 16వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో మొత్తం 8,605 విద్యార్థులు పరీక్షలు హాజరుకానున్నారు. ఇందులో 4,211 ప్రథమ సంవత్సరం, 4,394 మంది విద్యార్థులు ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ఇందుకు జిల్లాలో 16 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు నిర్ధేశించిన సమయం లోపు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జితేందర్ రెడ్డి, విద్యుత్, విద్యాశాఖ, మెడికల్, సంబంధిత శాఖ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341